# వారంలోగా ఇంజినీరింగ్ ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్లు

ఈనాడు, హైదరాబాద్: అసిస్టెంట్ ఇంజినీర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఉద్యోగాల భర్తీకి వారంలోగా నోటిఫికేషన్లు రానున్నాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం...రానున్న మంగళవారం లేదా బుధవారం సుమారు 450 నుంచి 500 పోస్టులకు సంబంధించి ప్రకటనలు జారీచేయాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) వర్గాలు భావిస్తున్నాయి. ఈ ప్రకటన్ల ద్వారా మున్సిపల్, పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్, జలవనరులు, గిరిజన సంక్షేమ శాఖల ఇంజినీరింగ్ విభాగాల్లోని ఉద్యోగాల్ని భర్తీ చేయబోతున్నారు. సివిల్, మెకానికల్, పర్యావరణ ఇంజినీరింగ్ విద్యను పూర్తి చేసిన వారికి సంబంధించిన పోస్టులు వీటిల్లో ఎక్కువగా ఉన్నాయి. రాత పరీక్షల్ని ఆన్‌లైన్ ద్వారా నిర్వహించాలని ఏపీపీఎస్సీ భావిస్తోంది.